నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని అటవీ, పరా ్యవరణ, దేవా దాయ శాఖామంత్రి కొండ సురేఖ సోమ వారం మర్యాద పూర్వ కంగా కలిసి పూల మొక్క అందజేసి నూ తన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే దొంతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పద్మకుమార్‌యాదవ్

నవతెలంగాణ-పర్వతగిరి



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని హన్మకొండ లోని ఆయన నివాసంలో సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ-కుమార్‌యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మక్కాను సందర్శించిన వరంగల్ మసి

నవతెలంగాణ-వరంగల్

మక్కా మసీదును సోమవారం వరంగల్ నుండి మసి దర్శించుకున్నారు. ఈస ందర్భంగా ఆయన నవ తెల ంగాణతో చరవానిలో మాట్లా డుతూ 'మక్కతుల్-ముఃగ్రమా' ఇస్లామీయ పవిత్ర నగర మని, ఇది సౌదీ అరేబియా మక్కా క్షేత్రంలో చారి త్రాత్మక హిజాజ్ ప్రాంతంలో గలదు. ఈనగరంలోనే ముస్లింలకు పరమ పవిత్రమైన మస్జిద్-అల్-హరామ్ (పవిత్ర మసీదు) గలదని, ఈమసీదు లోనే పరమ పవిత్రమైన కాబా గృహం గలదని తెలిపారు. హజ్ యాత్రలో ముస్లింలందరూ ఇచటనే చేరి హజ్ సాంప్రదాయం లోని 'కాబా గృహం చుట్టూ ఏడు తవాఫ్ (ప్రదక్షిణ) లు' చేస్తారని తెలిపారు. జనాభా 1,294,167 (2004 గణాంకాలు). జెద్దా నుండి 73 కి.మీ. ఎర్ర సము ద్రము నుండి 80 కి.మీ. ఇరుకైన లోయప్రాంతంలో గలదు. సముద్రానికి 910 అడుగల ఎత్తునగలదని, ముస్లింలు తమ జీవితంలో కనీసం ఒక్కసా రైనా తప్పనిసరిగా హజ్ యాత్ర కొరకు ఈనగరా నికి విచ్చేస్తారని ఈనగరంలో వేలాది ముస్లిమేతర కుటుంబాలు కుడా నివసిస్తున్నాయని తెలిపారు.

చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట



చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరంలో 12 గంటల నుంచి వేకువజాము వరకు చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంచుకున్నారు. సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ రెవరెండ్ పౌలు బైబిల్‌లోని నూతన సంవత్సర సారంశాన్ని ఉద్భోధించారు. చర్చి పెద్దలు, క్రైస్తవులు ఆరాధనలో పాలుపంచుకొన్నారు. వరంగల్ రోడ్డులోని కల్వరి బాప్టిస్టు చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో సంఘ కాపారి రెవరెండ్ పీబీ.రూబెన్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మారంపెల్లి అశోక్, సెక్రటరీ సదిరం దేవేందర్, ట్రెజరర్ పరికి ప్రశాంత్, సభ్యులు మాసాని రమేష్, ప్రభాకర్, సమువేల్, ప్రమోద్, స్త్రీల సమాజం, యవ్వనుస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పతంగులతో చిన్నారుల్లో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-నర్సంపేట

పతంగులను ఎగరవేస్తే చిన్నారుల్లో మానసిక ఉల్లాసం కలుగ జేస్తుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డులో పతంగుల షాపును ప్రారంభించారు. ప్రతి యేటా సం క్రాంతి పండుగ ఉత్సవాలలో చిన్నారుల నుంచి పెద్దల వరకు పతంగులు ఎగరవేసి ఆనందాలను పాలుపంచుకుంటారన్నారు. ముఖ్యంగా చిన్నా రుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొంతుందన్నారు. మాంజాతో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజాపాలనలో భాగస్వామ్యులై అభయ హస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ దరఖాస్తుల పూరిం పుపై అవగాహన కల్పిం చారు. ఈకార్య క్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం, నాపెంల్లి వెంకటేశ్వర్లు, దండెం రతన్ కుమార్, విద్యార్థి నాయ కులు ఉత్తమ్ కుమార్, సాయి పటేల్, తొగరు దేవేందర్, జీజుల కార్తీక్, ఎండీ.వజీద్, సాంబరాజు, సుమన్, గొటి ముక్కుల ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.. వెల్లువెత్తిన శుభాకాంక్షలు..







నవతెలంగాణ-నర్సంపేట

నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్నేహితులు, బంధువులు, రాజకీయ నాయకులు, అధికారులు తదితరులు నూతన సంవత్సరం వేడుకల్లో వేకువ జామున నుంచి రోజంతా వివిధ పద్ధతుల్లో పాలుపంచుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏసీపీ తిరుమల్, సీఐలు రవికుమార్, సురేష్ తదితర ఎస్ఐలు కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు నేతృత్వంలో పలువురు ముఖ్యశ్రేణి కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.పలు మండలాలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరు పాడి పంటలతో సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఐనవోలు:

మండలం పున్నేల్ గ్రామంలోని గ్లోరియస్ మినిస్ట్రీ పాస్టర్ మాదారపు ఏలియా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, జిల్లా సీనియర్ న్యాయవాది నిమ్మని శేఖర్‌రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బోయినపల్లి దేవేందర్‌రావు, పింగిలి వెంకటనరసింహారెడ్డి, అబిడి రాజిరెడ్డి, ఎద్దు సత్యం, మారినేని వెంకటేశ్వరరావు, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎస్కే ఉస్మాన్‌అలీ, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బండి మహేంద్ర గౌడ్, ఎండి చోటేమియా, ఎండి అప్సర్, రాకేష్ రెడ్డి, నాగవెల్లి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, గ్రామ సర్పంచ్ కత్తి దేవేందర్, గ్రామపార్టీ అధ్యక్షులు ఇల్లెందుల సారయ్య, సంఘ సభ్యులు జన్ను రాజు, సమ్మయ్య, కత్తి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో..

వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా డిసిపిలు, అదనపు డిసిపిలతో కల్సి కేక్ కట్ చేసారు. అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, మీడియా ప్రతినిధులతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా షేక్ పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్ఛాలు, పూల మొక్కలు మిఠాయిలను అందజేసి నూతన సంవత్సర శుకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈవేడుకల్లో డిసిపిలు రవీందర్, అబ్దుల్ బారి, సీతారాం, అదనపు డిసిపిలు రాగ్యానాయక్, సంజీవ్, సురేష్‌తో పాటు ఎసిపిలు, ఆర్ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బల్దియాలో..

వరంగల్:

నూతన ఆంగ్ల సంవత్సరం 2024 ను పురస్కరించుకొని సోమవారం బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా కట్ చేసి అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లు కమిషనర్‌కు పుష్పగు చ్ఛాలు, పూలమొక్కలు అందజేసి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్‌డీఓ రమేష్, బల్దియా సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్,హెచ్‌ఓ రమేష్, డీపీఆర్‌ఓ ఆయూబ్ అలీ, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కుడా సెక్రెటరీ మురళీధర్‌రావు, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్ రావు, ఈఈలు శ్రీనివాస్, సంజయ్ కుమార్, జాక్ అధ్యక్షులు గౌరిశంకర్, పర్యవేక్షకులు ఆనంద్, సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ప్యాకెట్ క్యాలెండర్-2024 ఆవిష్కరణ

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రభుత్వం ఇచ్చిన నేషనల్ ఫెస్టివల్ 9 హాలిడేస్ లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి కార్మికులకు తెలియజేశారు. వివిధ షాపులలో పనిచేస్తున్న గుమాస్తా కార్మికుల లేబర్ హాలిడేస్- 2024 నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్‌ను ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరీమాబాద్ ఎస్‌బీఐ బ్యాంకు వద్ద సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హాలిడేస్‌ల పట్ల ప్రతి ఒక్క కార్మికులు అవగాహన కలిగి ఉండాలని హాలిడేస్‌లను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే కార్మికుల రావాల్సిన హక్కులను బోనస్ సర్వీసు కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సాధించుకోవాలని అందుకోసం అవసరమైతే ఉద్యమ కార్యచరణను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బట్టల షాపు గుమాస్తా నాయకుడు పెద్దం కుమారస్వామి, కిరాణం గుమాస్తా సంఘం నాయకు లు మనోహర్, రాజ్‌కుమార్, యాకూబ్ పాషా, మహబూబ్, ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు రవీందర్, మల్లేశం, మురళి, హమాలి సంఘం నాయకులు యాదగిరి, సదానందం, మార్గం కిరణ్, రాఘవరెడ్డి, విశ్వనాథ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



నవతెలంగాణ-మట్టెవాడ

గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుడైన శ్రీగోవిందరాజ స్వామి క్షేత్రపాలకుడైన శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం లో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ మహా అన్నదాన కార్యక్రమాన్ని గోవిందరాజ స్వామి దేవాలయం ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పూజకు తెలంగాణ రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజు విచ్చేసి అయ్యప్ప స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు వందలాదిగా విచ్చేసి అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవాన్ని తిలకించి పరబ్రహ్మ స్వరూపమైన అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి దాత మరిపెల్లి సంజీవరావు, స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్, సునీల్ కుమార్, అడ్వకేట్ చికిలం ఉపేందర్, జారతి రమేష్‌బాబు, భారతి శ్రీనివాస్, రాపాక ఉపేందర్, పూజారులు అయిన కుర్మాచలం గోవిందస్వామి, వారియోగుల వేణుమాధవ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అరూరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం వం ర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్ ను హన్మకొండ లోని ప్రశా ంత్ నగర్ లోని ఆయన నివా సంలో జల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నవీన్ రాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గీసుకొండ



వరంగల్ మహా నగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నవీన్‌రాజ్ జన్మదిన సందర్భంగా గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ సాయి ప్రియ,డాక్టర్ శృతి, డాక్టర్ వల్లిక వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో మాడిశెట్టి రాజయ్య యాదగిరి శ్రీనివాస్ బాలరాజు రవి శ్రీకాంత్ హరి రాజకుమార్ కొమ్ముల బాబు భిక్షపతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రసాద్ నగర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మట్టెవాడ



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని 37 వ డివిజన్‌లోని గిరి ప్రసాద్ నగర్ కాలనీకి నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ నాయ కుడు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షులుగా సయ్యద్ షబ్బీర్, వాయిస్ ప్రెసిడెంట్ షేక్ సమీరుద్దీన్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నిక అయిన కమిటీ సభ్యులను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కారం చేశారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామనిమన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని గోపనపల్లి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఇండియన్ పెంతేకొస్తు చర్చ్ ఆఫ్ గాడ్ మేనోర ప్రార్థన మందిరంలో కేక్‌కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రార్థనలు జరిపారు.తదుపరి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, పాస్టర్ ప్రభాకర్, టిఎ ఎస్ నాయకులు బి.నరసింగరావు, మురళీధర్,సంఘ పెద్దలు జన్ను జకారియా, జన్ను సరిత, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆవిష్కరణల వేదిక ఇన్‌స్పైయిర్ సైన్స్ ఫెయిర్: డీఈవో

నవతెలంగాణ-హస్మకొండత

విద్యార్థులలో శాస్త్రీయ వైఖరులు సజనాత్మకత వినూత్న ఆవిష్కరణలను పెంపొందించడం కోసం రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి ద్వారా జిల్లా స్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శని డి.ఎల్.బి.వి.పి. పేరుతో మరియు గత సంవత్సరం 2022 23 కు సంబంధించి హనుమకొండ జిల్లాకు మంజూరైన 103 ఇన్స్పైర్ మానక్ జిల్లా స్థాయి ప్రాజెక్టుల పోటీ డి.ఎల్.ఇ.పి.సి. లను ఈ సంవత్సరం ఆన్లైన్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.డి. అబ్దుల్ హై తెలిపారు. బాల వైజ్ఞానిక ప్రదర్శని 2023-24 యొక్క ప్రధాన శీర్షిక "సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సొసైటీ" ఉప శీర్షికలు: ఆరోగ్యం, లైఫ్ (పర్యావరణం కోసం జీవనశైలి).వ్యవసాయం, కమ్యూనికేషన్ మరియు రవాణా, కంప్యూటేషనల్ థింకింగ్ ప్రతి పాఠశాల నుండి రూపొందించిన ప్రదర్శనల నుండి అన్ని ఉప శీర్షికలు, కేటగిరీల నుండి గరిష్ఠంగా మూడింటిని మాత్రమే ఎంపిక ఉంటుంది.సైన్స్ ఫెయిర్ ను పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే సైన్స్ సెమినార్ ను కూడా ఆన్లైన్ లోనే ప్రదర్శించాలని గరిష్ఠంగా 5 ప్రదర్శన చార్టులను ఉపయోగించి ఆరు నిమిషములు మించని ప్రదర్శనతో పాటు సెమినార్ యొక్క వ్రాతప్రతిని అప్లోడ్ చేయవలసి ఉంటుంది.ఈనెల 18, 19 వ తేదీలలో నిర్వహించే ఆన్లైన్ డి.ఎల్.బి.వి.పి. కోసం ప్రదర్శనలను 5వ తారీకు లోపల అప్లోడ్ చేయాలి.జనవరి 18 వరకు జిల్లాస్థాయి ఇన్స్పైర్ మానక్ (డి.ఎల్. ఇ.పి. సి.)పోటీలు, ఆన్లైన్లోనే ప్రదర్శనలు.. యాప్ లో ప్రాజెక్టు వివరాలు అప్ లోడ్ల సజనాత్మకతను వెలికితీసే సమయం ఆసన్నమైంది. వారిని ప్రయో గాల వైపు మళ్లించి భావిభారత శాస్త్రవేత్తలుగా తయారుచేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో 10 నుంచి 15 సంవ త్సరాల వయస్సు గల 6-10 తరగతులు చదువు తున్న విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతోంది. ప్రధాన మంత్రి కలల ప్రాజెక్టు స్టార్టప్ ఇండియా దిశ గా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేసింది. ప్రయోగాలు, ఆవిష్కరణలు, కొత్త ఆలోచనల దిశగా 2022-23 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా అన్ని పాఠశా లల్లో నిర్వహిస్తోంది. వచ్చిన ప్రాజెక్టుల నుంచి ఒక లక్ష ప్రాజెక్టులను ఎంపిక చేస్తారు. ప్రాజెక్టుల తయారీ కోసం ప్రతి విద్యార్థికి రూ.10 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 445 ప్రాజెక్టులు ఎంపిక య్యాయి. ఇందులో వరంగల్ జిల్లాలో 122, హనుమకొండ 103, మహబూబాబాద్ 70, జనగామ 67. జయశంకర్ భూపాలపల్లి 51, ములుగు 32 ప్రాజెక్టులు ఉన్నాయి. ఆన్లైన్ వేదికగా ప్రాజెక్టుల ప్రదర్శనలు ప్రతిఏటా అట్టహాసంగా పండుగ వాతావరణంలో ఇన్స్పైర్ మానక్ విజ్ఞాన ప్రదర్శనలు రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. వీటిని తిలకించడానికి విద్యా ర్థులతోపాటు తల్లిదండ్రులు భారీగా వస్తారు. గత ఏడాది ప్రత్యక్ష పద్ధతి ద్వారా పోటీలు నిర్వహించ గా ఈసారి ఆన్లైన్లో ప్రత్యేక యాప్ ద్వారా ప్రాజె కుల ప్రదర్శనకు ఏర్పాట్లు చేశారు. జనవరి 1 నుం చి 18 వరకు జిల్లాస్థాయి పోటీల కోసం యాప్లో ప్రాజెక్టుల వివరాలు అప్లోడ్ చేయాలి. ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు మూల్యాంకనం చేసి 26న రాష్టస్థాయిలో జరిగే పోటీలకు ప్రాజెక్టులను ఎంపిక చేసి ప్రకటిస్తారు. 26 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు యాప్ లో ప్రాజెక్టుల వివరాలు అప్‌లోడ్ చేయాలి. ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు మూల్యాంకనం అనంతరం జాతీయస్థాయిలో జరిగే పోటీలో పాల్గొనే విద్యా ర్థుల జాబితా విడుదల చేస్తారు. తర్వాత ప్రాజెక్టుకు ఎంపికైన విద్యార్థి రిజిస్ట్రే షన్, ఓటీపీ, పాస్వర్డ్ ఎంటర్ చేసి లాగిన్ కావాలి. దాస్బోర్డులో విద్యార్థి పేరు, పాఠశాల పేరు, ప్రాజెక్టు విషయాలు కనిపించగానే వాటిని సరిచూ సుకున్నాక ముందుకు వెళ్లాలి. విద్యార్థులు ఆవిష్కరణలో ప్రతిభ కనబరచాలి. విద్యార్థును పాఠశాలల స్థాయిలోనే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి. వారిలో దాగి ఉన్న సజనాత్మకతకు పదును పెట్టాలి. ఇన్స్పైర్ మానక్ ప్రదర్శనతో విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికితీయొచ్చు. జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులతో ఉత్తమ ప్రాజెక్టులను తయారు చేయించడానికి గైడ్ టీచర్లు కషిచే యాలి. జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తేవాలని ఆశిస్తున్నామని డి ఇ ఓ తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో.. ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలో న్యూ ఇయర్ వేడుకలను యువత ఉల్లాసంగా ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబురంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో యువత పాల్గొని కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగిపోయారు. నెక్కొండలోని ఆదర్శ పాఠశాల హాస్టల్ లో జరిగిన న్యూ ఇయర్ వేడుకల్లో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, పాఠశాల హాస్టల్ కేర్ టేకర్ సుమలత కేక్ కట్ చేసి విద్యార్థులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. . అలాగే ఆయా పార్టీల ఆధ్వర్యంలో యువత పలు వీధుల్లో, ప్రైవేట్ కార్యాలయాల వద్ద నిర్వాహకులు కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు.

ఎమ్మెల్యే నాయినికి టీఎన్జీవోస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సుబేదారి

ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నాయిని మాటాడుతూ నూతన సంవత్సరములో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, సలీం, సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి, ప్రణీత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డేవిస్ కార్నర్ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డేవిస్ కార్నర్ రెస్టారెంట్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నోరూరించే రుచికరమైన వంటకాలతో మంచి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని నగరవాసులు రెస్టారెంట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డేవిస్ కార్నర్ రెస్టారెంట్ నిర్వాహకుడు జగదీష్ పాల్ మాట్లాడుతూ మావద్ద అన్ని రకాల వెజ్-నాన్ వెజ్ సౌకర్యం కలదని, క్యాటరింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో టిపీసిసి కార్యదర్శి తౌటమ్ రవీందర్, వరంగల్ పశ్చిమ ఓబీసీ డిపార్టుమెంట్ వైస్ ఛైర్మన్ నల్ల సత్యానారాయణ, చోటు, మేకల ఆనంద్, రవీందర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రేవూరిని కలిసిన వెల్దే లక్ష్మణ్

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు వెల్దే లక్ష్మణ్, మార్త కేదారిలు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండల ప్రజలు నాకు అన్ని విధాల సహాయసహకారాలు అందించారన్నారు. ఆత్మకూరును అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా సంపత్ ఎన్నిక

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పుల గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కర్రు సంపత్, ఉపాధ్యక్షులుగా ఆకుల సతీష్, కార్యదర్శిగా ఆకుల శంకర్, సహాయ కార్యదర్శిగా మేకల వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, ఉపసర్పంచ్ అట్ల తిరుపతి పాల్గొన్నారు.

అయ్యప్ప పంచలోహ విగ్రహం బహుకరణ

విగ్రహంతో నగర సంకీర్తన



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయానికి జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి కూతురు మాజీ ఎంపీపీ చింతల శ్వేత-శ్రీనివాస్ రెడ్డి దంపతులు అయ్యప్ప పంచలోహ విగ్రహాన్ని బహుకరించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప విగ్రహాన్ని ఆదివారం రాత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై పూలతో అలంకరించి గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. డీజే అయ్యప్ప భక్తి పాటలతో, భజనలతో నగర సంకీర్తన చేశారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం జిన్నా ప్రతాప్ సేనరెడ్డి ఇంట్లో అయ్యప్ప మాల ధారణ స్వాములకు అల్పాహారం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, అయ్యప్ప స్వాములు వలుపదాసు చంద్రమౌళి, పసునూటి భిక్షపతి, సామల రవీందర్, దిడ్డి రమేష్, ఉప్పునూతల ప్రసాద్, మల్లికార్జున్, నామని శివ, గట్టు కిషన్, మార్త సుమన్, గోరంటల ప్రశాంత్, కొప్పుల శ్రీధర్ రెడ్డి, బొల్లపెల్లి సదానందం, ప్రదీప్, ప్రవీణ్, విశాల్, బాలకష్ణ, వంశీకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ క్రీడాకారులకు సన్మానం



నవతెలంగాణ-ఆత్మకూరు

హ్యాండ్ బాల్ క్రీడలో జిల్లాస్థాయిలో రాణించిన విద్యార్థులను అంబేద్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆత్మకూరు మండల కేంద్రానికి కు చెందిన శాతరాసి హేమంత్, పెరుమాండ్ల ఈశ్వర్ ను శాలువా, పూల బొకె తో ఘనంగా సన్మానించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు సైతం సన్మానించి స్వీట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాడబోయిన మొగిలి సంగే కుమార్ స్వామి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, అయోధ్య నాగేల్లి, కిరణ్ మంద, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యోధ్య రాములవారి శోభాయాత్ర

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఘనంగా శ్రీరాముల వారి శోభాయాత్ర మండలంలోని చింతలపల్లి గ్రామంలో, గ్రామస్తులందరూ భజన కోలాట బృందాలతో, స్వామివారి రథయాత్ర సాగింది. అయోధ్యలో రాములవారి గుడి ప్రారంభమవుతున్న నేపథ్యంలో, అక్కడి నుండి అక్షింతలు వచ్చిన సందర్భంగా, ఈ శోభాయాత్ర నిర్వహించారు. అందులో శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయస్వామి, వేషధారణ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుడి తాడి అనిత రాజు, ఎంపీటీసీ బొంకూరి రజిత, రవీందర్, ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ హింగె నర్సింగరావు, మారుతి భజన మండలి సభ్యులు, కుడితాడి చిరంజీవి, సుకిన్నే సుధాకర్ రావు, హింగే దేవారావు, కుడితాడి రవీందర్‌రావు, సుంకనపల్లి రవీందర్, ఎనకమూరి సారంగం, కోలాట బృందాలు భజన బృందాలు పాల్గొన్నాయి.



ప్రజలందరికీ అండగా ఉంటా: ఎమ్మెల్యే రేవూరి

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే రేవూరి, మాజీ ఎంపీ సిరిసిల్ల



నవతెలంగాణ-ఆత్మకూరు

అన్నివర్గాల ప్రజలందరికీ అండగా ఉంటానని, ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ఇరువురు కలిసి ఆత్మకూర్ మండలంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీరాముడి అక్షింతల్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ఆలయ అర్చకులను వేణుగోపాల్ స్వామి దేవాలయం చరిత్రను, పునర్నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీజేఎం పెంతేకొస్తు ప్రార్థనా మందిరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య పాల్గొని చిన్నపిల్లలు, పాస్టర్స్ తో కలిసి వారు కేక్ కట్ చేశారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని కోరుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని పరకాల నియోజకవర్గంలో నాపై నమ్మకంతో నన్ను శాసనసభ్యులుగా గెలిపించారని అన్నారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ప్రజలందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తుందని మీ అందరి ఆశీస్సులు ఈ ప్రభుత్వానికి మెండుగా ఉండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పిఎసిఎస్ డైరెక్టర్లు జయపాల్ రెడ్డి, రాజేందర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భయ్య కుమారస్వామి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

టీజీవోస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు







నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవోస్) ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం టీజీ వో భవన్ లో కేక్ కట్ చేసి కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఉద్యోగులకు అందు బాటులో ఉంటానని, సమస్యలు ఎదురైతే వాటికి సంబంధించిన అధికారుల వద్దకి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. తదుపరి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా పుట్టిన రోజు సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం తో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా, గౌరవ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ఫణి కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్, రాజేష్ కుమార్ గౌడ్, నాగనారాయణ, సురేష్ కుమార్, రాజేష్ కుమార్, మాధవరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆసనాల శ్రీనివాస్, సాయిరాజ్, అజహరుద్దీన్, సుధీర్, ఏ.రాంచందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర, బాలు నాయక్, హేలు నాయక్, సారంగపాణి, శ్రీకాంత్ లు హాజరు అయ్యారు.

ప్రెస్‌క్లబ్ లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్యల ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. క్లబ్ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్, కొండల్ రావు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, గాడిపల్లి మధు, కక్కెర్ల అనిల్, కంకణాల సంతోష్, నూటంకి ప్రభాకర్, ఆర్వీ ప్రసాద్, రోజనాల శ్రీనివాస్, సాయిరెడ్డి, గోపి, పొగాకుల అశోక్, రజనికుమార్, అనుముల ప్రభాకర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, దుర్గా ప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, అంజి, దిలీప్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలు నిర్మించుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ భూములలో పేదలు నిర్మించుకున్న ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పలివేల్పుల గ్రామంలో ప్రభుత్వ భూమిలో నూతనంగా నిర్మించుకున్న కాలనీకి పోరాట యోధుడు భగత్‌సింగ్ కాలనీగా నామకరణం చేసి బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాలనీ బోర్డును ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసమే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. ఎర్రజెండా నీడలోనే పేదల సంక్షేమం సాధ్యమని నమ్మిన ప్రజల కోసం, పార్టీ సిద్ధాంతాల కోసం పాటుపడే ఏకైక పార్టీ సీపీఎం పార్టీ అని అన్నారు. పేదలకు న్యాయం జరిగే వరకు సమరశీల పోరాటాలు తప్పవని అన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు దక్కేవరకు సీపీఎం పార్టీ ఎర్రజెండా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు రజిత, కాలనీవాసులు రవి, రాజు, డేవిడ్, సంపత్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.



గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలి: టీఎస్ యూటీఎఫ్

ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-హన్మకొండ

గురుకుల ఉపాధ్యాయులకు పారిటి స్కేల్స్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్, టీఎస్ యూటీఎఫ్ మైనారిటీ గురుకుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం హంటర్ రోడ్ లోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ గురుకుల ఉపాధ్యాయుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా అధ్యక్షులుగా ఎం.భిక్షపతి, ఉపాధ్యక్షులుగా పి.మాధవి, ఎండి.రహీం, ప్రధాన కార్యదర్శిగా కె.నలిని, ఎండి.షకీల్ అహ్మద్, కార్యదర్శులుగా శివాజీ, యాస్మిన్, ఎం.శిరీష, పి రాజ్‌కుమార్, ఎం సౌజన్య, ఎస్.రమేష్, ఎ.సబిత, ఎ.రజిత లను ఎన్నుకున్నారు. అనంతరం సోమశేఖర్, మహేష్ లు మాట్లాడుతూ అన్ని గురుకులాలను కామన్ డైరెక్టరేట్ పరిధిలోకి తీసుకురావాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని , హాస్టల్స్ లో కేర్ టేకర్లను నియమించాలని, ఉపాధ్యాయులను బోధినేతర పనులకు వాడకూడదని, 0 1 0 కింద వేతనాలు చెల్లించాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులను నైట్ డ్యూటీ లో నుంచి మినహాయించాలని ,పెండింగ్‌లో ఉన్న మూడు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, మైనారిటీ గురుకుల డైట్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు .మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులపై అడ్మిషన్ల భారాన్ని తొలగించాలన్నారు. ఈసమావేశంలో టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సదాశివరెడ్డి, పెండెం రాజు, వరంగల్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సజన్ ప్రసాదరావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు మురళీష్ణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, గురుకుల ఉపాధ్యాయ రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, సౌజన్య, లక్ష్మీనారాయణ, సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ మహాసభ మండల యువత అధ్యక్షుడిగా పెద్దమ్మ శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ హసన్ పర్తి మండల యువత అధ్యక్షుడిగా పెద్దమ్మ శ్రీనివాస్ నియమించినట్లు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం హనుమకొండలోని పల్లెబోయిన అశోక్ నివాసంలో పెద్దమ్మ శ్రీనివాస్ నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి, సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం మండల యువత అధ్యక్షుడు పెద్దమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, అర్బన్ అధ్యక్షుడు భయ్యా స్వామి, అర్బన్ ప్రధాన కార్యదర్శి, పులి రజనీకాంత్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పిట్టల కుమారస్వామి, హనుమకొండ జిల్లా మాజీ డైరెక్టర్ పెద్దమ్మ నరసింహులు, హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్విరాజ్, మాజీ అధ్యక్షుడు పెద్దమ్మ భిక్షపతి, శీలం సారయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ రాంచంద్రారెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నడకతోనే సంపూర్ణ ఆరోగ్యమని ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట నడకకు సమయం కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హసన్‌పర్తి జిల్లా (303) వాకర్స్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్ మారపల్లి రాంచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్‌కు జిల్లా కమిటీ ఉత్తమ వాకర్స్‌గా అవార్డును ప్రకటించిన నేపథ్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఆరెల్లి వెంకటస్వామిలకు డిప్యూటీ గవర్నర్ మారపల్లి రాంచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేసి సన్మానించారు. ఈ సంధ్బంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, మారపల్లి రాంచంద్రారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రమశిక్షణతో కలిసి మెలిసి వాకర్స్‌ను ప్రోత్సహిస్తూ వాకర్ల సంఖ్యను పెంచడం హర్షణీయమన్నారు. నడక కోసమే అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రతి సభ్యుడిని క్రమం తప్పకుండా వాకింగ్‌కు వచ్చేలా ప్రోత్సహిస్తున్న హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అభినందనీయులని కొనియాడారు. అసోసియేషన్ సభ్యులు ఒక్క వాకింగ్ కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఉండడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొంది ఎన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి వెంకటేషం, గౌరవ సలహాదారులు రెబెల్లి ప్రకాష్, ఎం.అనిల్‌గౌడ్, కోశాధికారి కోడెల మురళి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అచ్చ సుదర్శన్, వాకర్స్ సభ్యులు బరుపటి జగదీశ్వర్, బరుపటి సంపత్, జన్ను రవీందర్, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, సదానందం, రామరాజు, సాంబయ్య, రాకేష్, సతీష్, సంపత్, రవీ, రమేష్, చంద్రమౌళి, సురేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి పాలనే ఆదర్శవంతమైన పాలన



నవతెలంగాణ-హసన్‌పర్తి

అయోధ్యను పాలించిన రాముడి పాలనే ఆదర్శవంతమైన పాలన అని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో ఆయోధ్య శ్రీరామ మందిర అక్షింతల శోభాయాత్రను కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. జనవరి 22వ తేదీన అయోద్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టాపన ఉంటుందన్నారు. ఆ రోజున సాయంకాలం ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి దీపావళి వేడుక చేసుకోవాలన్నారు. శ్రీరామ తీర్థ క్షేత ట్రస్ట్ వారు ఇంటింటికి పంపిణీ చేస్తున్న శ్రీరామ మందిర అక్షింతలను స్వీకరించి అయోధ్య శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టాపన రోజు ప్రత్యేకంగా పూజలు చేసి దీపాలను వెలిగించి శ్రీరాముడి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముడి భక్తులు పిట్టల కుమారస్వామి, సట్యూరి సంతోష్, మేకల హరిశంకర్, ఆలేటి సత్యప్రకాష్, దాసరి రాజు, గంట సత్యం, కందుకూరి శ్రీకాంత్, మఠం రాజేష్, వలుస రాజేంద్రం, మారపల్లి రాంచంద్రారెడ్డి, బండ రవీందర్, గురుమూర్తి శివకళ్యాణ్; గరిగె మాధవి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని 24 గ్రామాలలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని డిజె సాంగ్స్ నడమ నృత్యాలు చేశారు. అర్ధరాత్రి 12 గంటలకు బాణాసంచా కాల్చుతూ, కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం మహిళలు తమ ఇళ్ల ముందు రంగురంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగవల్లులు వేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

కేటీఆర్‌ను కలిసిన వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను జనగామ జిల్లా లింగాలఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి పూల మొక్కను అందజేశారు.

రైతుబంధు కోసం రైతుల ఎదురు చూపు..?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలకుల విధానాలు మారుతాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు సెప్టెంబర్ రైతుబంధు డబ్బులు రైతుల అకౌంట్లోకి యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుబంధు వేసినను, ఇంతలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల కోడ్ రావడంతో మధ్యనే పూర్తి కాకుండానే కోడ్ కారణంగా ఆపివేసింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల తర్వాత రైతుల అకౌంట్లో పూర్తిగా రైతులందరికీ డబ్బులు వేస్తామని ప్రకటించింది. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఎప్పుడు విడుదల చేస్తుందోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకొని వెంటనే రైతుబంధు డబ్బులు విడుదల చేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.



నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

నూతన సంవత్సరం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ-రాజేందర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నూతన ఉత్సాహంతో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నాయకులు ప్రజలందరూ బొకేలకు బదులుగా నోటు పుస్తకాలు, మొక్కలు తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మమ్మల్ని కలవడానికి వచ్చే ప్రతి ఒక్కరు బొకేలకు బదులుగా మొక్కలు, పుస్తకాలు తీసుకురావాలని పిలుపు నిచ్చారు. బహుమతుల రూపంలో వచ్చే పుస్తకాలు, విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు ఏమైనా వస్తే చదువుకునే పేద విద్యార్థులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పెదగాని సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు సంతోష్, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్, కౌన్సిలర్లు పోసాని రాము, రోజా ప్రభుదాస్, గజానందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య ఇంటి వద్ద అయ్యప్ప స్వాముల పడి పూజా కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బయ్యారం ఎంపీటీసీ తిరుమల శైలజరెడ్డి, వార్డు మెంబర్లు తగిరి సత్తిరెడ్డి, సూరం లక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి తన నివాసంలో నియోజవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. మరిపెడ మాజీ కోఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ శారద రాంబాబు, జెడ్పీటీసీ అరుణ రవీందర్, దుర్గంపల్లి సర్పంచ్ పూలమ్మ మల్లేష్, ఎంపీటీసీ ఉదయ కొమురెల్లి, యాకి, గుండం రాజుపల్లి ఎంపీటీసీ మమత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యాంతం అలరించాయి. చిన్నా, పెద్దా ఉత్సాహంగా ఆడిపాడారు. యువతీ, యువకులు అర్ధరాత్రి 12 గంటలు కాగానే ఇండ్ల నుంచి బయటకు వచ్చి పరస్పరం న్యూ ఇయర్ విషెస్ చెప్పుకొన్నారు. మిఠాయిలు పంచడంతోపాటు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. బైక్‌లపై తిరుగుతూ సందడి చేశారు. డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ మైమరిచిపోయారు. 2024ను ఆహ్వానిస్తూ ఇంటి ముంగిళ్లలో మహిళలు ముగ్గులు వేశారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పాత ఏడాదికి వీడ్కోలు చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతులు చేసిన నృత్యాలు ఆద్యంతం అలరించాయి. పట్టణంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఒక్కచోట చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కోటి ఆశలు... కొత్త ఆకాంక్షలతో

మానుకోటకు మంచి రోజులు వచ్చాయి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కోటి ఆశలు కొత్త ఆకాంక్షలతో మానుకోట నియోజకవర్గం ప్రజలు ఉత్సాహంతో ఉల్లాసంగా నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని మానుకోటకు మంచి రోజులు వచ్చాయని నిర్బంధ నిరంకుశ పాలనకు చరమగీతం పాడామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరానికి పురస్కరించుకొని మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా మురళి నాయక్‌కు నియోజకవర్గం నుంచి అధికారులు, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ, సీఐలు రమేష్, తిరుపతి, ఎస్సైలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహబూబాబాద్‌లో బ్రహ్మకుమారి సమాజంలో నూతన సంవత్సర వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ హాజరై వివిధ ప్రజాసంఘాలు రూపొందించిన వార్షిక క్యాలెండర్ ఆవిష్కరించారు.



రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం సీపీఎం పార్టీ తొర్రూర్ మండల విస్తృతస్థాయి సమావేశం కంటయపాలెం గ్రామంలో గ్రామ కార్యదర్శి మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను కాపాడటమే తమ ధ్యేయమని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. మతం ప్రతిపాదికన దేశాన్ని పాలించాలని చూస్తుందని, లౌకిక ప్రజాస్వామ్యానికి ఆటంకమని వారు అన్నారు. దేశ ప్రధానిగా ఉన్న వారు రాజ్యాంగ బద్ధంగా పరిపాలించాలి కానీ మతం ప్రాతిపదికన పరిపాలిస్తుందని దానికి పరాకాష్ట అయోధ్య రామ మందిరం ప్రజా సమస్యలను గాలికి వదిలి దేశ ప్రధాని రాముని జపం చేస్తున్నాడని వారి సేవ దేశ ప్రధాని మతపరంగా రామ మందిరాన్ని స్వయంగా తన మీదేసుకోవడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమే అని ఇలాంటి మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకుబ్, సోమిరెడ్డి, దర్గయ్య, సాయిమల్లు, బోరా స్వామి, కంటయపాలెం గ్రామ ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, శంకర్ కాయల ఎల్లయ్య, మమత, మనేమ్మ, ప్రమీల, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు,



యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి

- బేడ(బుడగ)జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి
- నూతన రాష్ట్ర సభ్యుల ఎన్నిక
- సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు

నవతెలంగాణ-తొర్రూరు

యువత ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నేషనల్ బేడ (బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పస్తం సైదులు పిలుపనిచ్చారు. సోమవారం తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో నేషనల్ బేడ (బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, మహబూబాద్ జిల్లా వర్కింగ్ ఉపాధ్యక్షుడు కొండపల్లి వెంకటాచలం, తొర్రూర్ డివిజన్ సలహాదారుడు పస్తం హుస్సేన్‌లకు నియామక పత్రాన్ని ఎన్‌బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా పస్తం సైదులు మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్న బేడ(బుడగ)జంగాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే బేడ(బుడగ)జంగం యువత సంఘ కార్యకలపాలలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్‌బీబీజేఆర్పీఎస్ సంఘంలో పదవులకు నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి బిక్షం, తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్కుటి రామరాజు, తొర్రూర్ మండల కన్వీనర్ తూర్పాటి నాగరాజు, తొర్రూర్ డివిజన్ సాయినగర్ కార్యదర్శి చార్ల సాంబశివుడు, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.



సర్వ మతాలను గౌరవిస్తాం : నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తుందని టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత ఖర్చులతో 20 వేల రూపాయల విలువ చేసే టెంట్ సామాగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతామని పేర్కొన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని చెప్పారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి సైదులు గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొడకంటి యాకయ్య, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఉప్పలమ్మ (50) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరి వెంట బొమ్మ వెంకన్న, మక్కా వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం

నవతెలంగాణ-తొర్రూరు



అన్నదానం మహాదానం అని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో ఆత్మసంతృప్తిగా ఉంటుందని పద్మ కిరాణం నిర్వాకుడు వ్యాపారి దొడ్డ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజలకు తమకు తోచిన సహాయాన్ని అందించాలని కోరారు. ప్రతీ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మొబైల్ వాటర్ వెహికల్‌ను ఏర్పాటు చేసి చల్లని త్రాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిస్వార్థంతో సేవలందిస్తున్న దొడ్డ శ్రీనును పలువురు అభినందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దొంగరి శంకర్, దొడ్డ సునీత, నంగునూరు నాగన్న, శశి కుమార్, రుచిత, అనుష, మారుపెల్లి రవి, నిమ్మల చరణ్, రవి, శేఖర్, విజయ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనేతరుల రీలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో గిరిజనేతరుల హక్కులకై ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ, బీసీ, ఓసీ, మైనారిటీ కులాల వారికి ఏజెన్సీలో హక్కులను కల్పించాలని సోమవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తు ఓటు హక్కు ఉండి కూడా వారి ఆస్తులకు, భూ హక్కు పత్రాలు లేక, విద్యార్థుల విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ లేక ఎన్నో నష్టాలని, కష్టాలని భరిస్తున్నటువంటి పరిస్థితి నుంచి ఇకనైనా విముక్తి దక్కాలంటూ దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఈ దీక్షలకు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, యువత చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలనీ లేకపోతే ఆ ఎన్నికల్లో ఓట్లు వేసే పరిస్థితికి ఆటంకం ఏర్పరచక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ జిల్లా నాయకులు చల్లా గోవర్ధన్, బీసీ జిల్లా నాయకులు చీరాల జలెందరు, మాందాటి శ్రీనివాస్, నూనె యాకయ్య, నూనె బసవయ్య, శ్రీనివాస్, వెంకటమల్లు, సుధాకర్, లక్ష్మయ్య, బుచ్చయ్య, అఖిల్, మురళి, సంతోష్, లింగయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో సంఘ ఐక్యత : చిట్యాల జనార్ధన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం ద్వారా సంఘంలో ఐక్యత పెరుగుతుందని టీఆర్ఎస్ నాయకుడు చిట్యాల జనార్ధన్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పట్టణ యాదవ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో యాదవ ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ పోతురాజు యాదవ్, 18వ వార్డ్ కౌన్సిలర్ ఏడ్ల వేణు యాదవ్, పార్టీ పట్టణ కార్యదర్శి గోగుల రాజు యాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు రేఖ సోమయ్య యాదవ్, యూత్ అధ్యక్షుడు రేఖ నవీన్ యాదవ్, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్, నేతుల వెంకన్న యాదవ్, కోడి రమేష్ యాదవ్, గండ్రకోటి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఎస్సైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎస్సై సంతోష్ కుమార్‌ని కాంగ్రెస్ మండలాధ్యక్షులు బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, యూత్ మండలాధ్యక్షులు దుండి వెంకన్న, మల్లేష్, నరేష్‌లు కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్పీని కలిసిన టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



నూతన సంవత్సరం సందర్భంగా టిఎస్ టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్ర చైతన్యవంతంగా నిర్వహిస్తున్నారని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్ పాల్గొన్నారు.



కుటుంబానికి అండగా నిలిచిన యువకులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన మచ్చ శేఖర్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో మంచిపుల గ్రామానికి చెందిన యువకులు సోమవారం మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామంలో గల యువకులందరూ ఐక్యమై విరాళాలు సేకరించి 25 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి యువకులు కలిసికట్టుగా సహాయం చేయడంపై గ్రామస్తులు యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీకాంత్, సురేష్, సోమన్న, శ్రీకాంత్, యాదగిరి, యాకన్న, మహేష్, కార్తీక్, కుమార్, విశాల్, ఉమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాహితీ యాత్ర

నవతెలంగాణ-పాలకుర్తి

తెలుగు సాహిత్య చరిత్రలో పాల్కురికి సోమన, బమ్మెర పోతనల ముద్ర భద్రమైనదని ప్రముఖ సాహితీవేత్త, పాఠ్యపుస్తక రచయిత పల్లెర్ల రామమోహన రావు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా వేముల పాఠశాల విద్యార్థులు సోమవారం పాలకుర్తి, బమ్మెర, వల్మిడి గ్రామాలకు సాహితీ యాత్రగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రామ మోహన్ రావు మాట్లాడుతూ మహాకవుల గురించి పాఠ్య పుస్తకాలలో చదువటమే కాక, వారి స్వస్థలాల సందర్శన సరికొత్త ప్రేరణ కాగలదని అభిప్రాయపడ్డారు. కవుల జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కవుల పద్యాలను వారిచే సామూహిక గానం చేయించారు. సాహితీ యాత్రలో సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, శంకరమంచి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు బి.రాజేశ్వర్, ఉపాధ్యాయులు గోపాల్, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, బాలరాజు, నాగరత్నం, జయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



అక్షింతల వితరణ శోభాయాత్ర

నవతెలంగాణ-పాలకుర్తి



అయోధ్య రాముని వద్ద పూజింపబడిన అక్షింతల వితరణ శోభాయాత్రలో భాగంగా సోమవారం మండలంలోని శాతాపురంలో బొడ్రాయి వద్ద పూజలు చేసి ఇంటింటికి అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా వేల్పుల దేవరాజ్, మారుజోడు సంతోష్‌లు మాట్లాడుతూ అయోధ్య శ్రీ రాముని ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజింపబడిన అక్షింతలు ప్రతి ఇంటికి చేరాలనే సంకల్పంతో శ్రీరాముని ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. గ్రామంతో పాటు మండలంలోని ప్రతి ఇంటికి అక్షింతలను అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

లింగాలఘనపురం : అయోధ్య రామ జన్మభూమి అక్షింతలు సోమవారం మండలం వనపర్తి గ్రామంలో వీధి వీధినా ఊరేగింపు సంకీర్తన అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. మహిళాలు, మంగళ హారతులతో, కుల పెద్దలు, భజన మండలి కార్యకర్తలు, శ్రీరామ హనుమాన్, అయ్యప్ప భక్తులు, భజన మండలి సభ్యులు మాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉంగురాల శ్రీధర్, బండ్లగూడెం సర్పంచ్ కాటం విజయకుమార స్వామి, ఎంపీటీసీ రాజిరెడ్డి, కామిడి రాజశేఖర్ రెడ్డి, జిడికల్ దేవస్థాన డైరెక్టర్, ఆలయ కమిటి, గ్రామ కమిటి సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

నవతెలంగాణ-గార్ల



క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని న్యూడె మోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. మండలంలోని అంజనాపురం గ్రామంలో పివైయల్ అధ్వర్యంలో నిర్వహించిన నాలుగు మండలాల క్రీడ పోటీలలో గెలుపొందిన వాలీబాల్ ప్రథమ, ద్వితీయ బహుమతిని జగదాంబ గుంపు(ఇల్లందు), బయ్యారం మండలానికి చెందిన కొత్తగూడెం గ్రామానికి, కబడ్డీ ప్రథమ, ద్వితీయ బహుమతిని కారుకొండ(బయ్యారం),చవిటి తండా(గార్ల) గ్రామాల క్రీడాకారులకు అందజేశారు. ఈ క్రీడల నిర్వహణకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగిలాల్, మాన్య, ఉపేందర్, సక్రు, రాందాస్, శ్రీను,భీముడు, సాయి కుమార్, వెంకన్న, వాగ్య, రవి, చిట్టి, వినోద్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

గార్లలో ఎక్స్‌ప్రెస్‌లు నిలుపుదల చేయాలని వినతి

నవతెలంగాణ-గార్ల



గార్ల రైల్వేస్టేషన్‌లో ఇంటర్ సిటీ, శాతవాహన రైళ్లను నిలుపుదల చేయాలని, ఎగువన, దిగువన ప్లాట్‌ఫారంల పొడుగు పెంచాలని ప్రయాణికుల కమిటీ సభ్యులు కె.ఈశ్వర్‌లింగం, పి.రాధాకృష్ణలు కోరారు. స్థానిక రైల్వే స్టేషనులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, మౌలిక సదుపాయాలను కల్పించాలని మానుకోట ఎంపి మాళోత్ కవితకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషనులో డిస్ ప్లే సౌకర్యం, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బి.మురళి, బిక్కు, బిక్షపతి, రమేష్, సురేష్, ఎస్.ప్రభాకర్, సిహెచ్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేన్నం శ్రీకాంత్‌రెడ్డిని ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణ, పి.రామారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-గార్ల

నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, యువత సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేసుకుని, టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుని ఆనందంగా వేడుకలను జరుపుకున్నారు. పాత సంవత్సరానికి బైబై చెబుతూ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువతులు తమ ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

పెద్దవంగర : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టపాసుల మోతలతో పలు గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. మహిళలు ఉత్సాహంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, అన్నీ శుభాలు కలగాలని భక్తులు పూజలు చేశారు.



ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులుగా ఏర్పుల మహేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఏర్పుల మహేందర్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులుగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు జిల్లా యాకన్న తెలిపారు. మండల కేంద్రంలోని ఆదివారం జిల్లా నాయకులు బాలాజీ నాయక్, లక్ష్మారెడ్డి, మద్ది రాజేష్‌లతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తల సమస్యల మీద నిరంతరం పోరాడి కాంగ్రెస్ పార్టీ గేలిపే లక్ష్యంగా పని చేసినందుకు పార్టీలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందున అతనిని గుర్తించి ఆ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఏర్పుల మహేందర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని, అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య, మాజీ సర్పంచ్ యాకసాయిలు, నాయకులు దాసరి ప్రకాష్, ఏర్పుల వెంకటమల్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- రాఘవపురంలో విషాదం - బోరున విలపించిన కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-పాలకుర్తి



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన బీటెక్ చదువుతున్న విద్యార్థి రాగం భరత్ చందర్ సోమవారం తెల్లవారుజామున పట్టాన్‌చెరు పట్టణం నోవపాన్ సమీపంలో గల జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో మండలంలోని రాఘవాపురంలో విషాదం నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్కూటీపై వెళుతున్న ముగ్గురు విద్యార్థులు అదుపుతప్పి ఒక్కసారిగా డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారని అందులో రాఘవపురం గ్రామానికి చెందిన భరత్ చందర్ ఉన్నాడని తెలిపారు. మృతి చెందిన విద్యార్థులు సుల్తాన్పూర్ జేఎన్టీయూలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారని తెలిపారు. భరత్ చందర్ మృతి చెందడంతో రాఘవపురంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

రాఘవపురం గ్రామానికి చెందిన రాగం రజిత-రాజన్న దంపతులకు ముగ్గురు సంతానమని, ఇద్దరు కుమార్తెలతో పాటు భరత్ చందర్ చిన్నవాడని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై పోషణకు ఉపయోగపడతాడనుకుంటే చిన్న వయసులోనే కానరాని లోకాలకు వెళ్లాడని కుటుంబ సభ్యుల రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి.





నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజలు, పాఠశాల చిన్నారులు, మీడియా ప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు

నవతెలంగాణ-పాలకుర్తి

2024 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి వర్ధన్నపేట ఏసీపీ రఘు చందర్, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి ఎస్సై తాళ్ళ శ్రీకాంత్‌లు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు.







నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలి

- ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగి జీ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్

నూతన సంవత్సరంలో పోలీసు యంత్రాంగం నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు. నూతన సంవత్సరం 2024 సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో కలిసి ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది పూర్తి స్థాయి విధి నిర్వహణకు ఎంతో దోహదపడిందన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు చట్టపరిధిలో పరిష్కారం చేస్తూ ప్రజలతో మంచి సంబంధాలు



కలిగి ఉండే అవకాశం ఉంటుందన్నారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అవలంభిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని, వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకొని వ్యవహరించాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో కూడా అదేశైలిలో అధికారులు, సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరంగా నూతన లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు. తరచూ ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో చేసే పనితో పాటు ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

గత సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛ, ప్రశాంతమైన వాతావరణంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహిండంలో కృషి చేసిన అదికారులను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా రాబోవు ఎలక్షన్లకు కూడా అధికారులు సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు విజయ ప్రతాప్, తీర్థలా సత్యనారాయణ, గంద్రతి మోహన్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై పట్టింపేది..?!







- ఊడ్చే దెవరు..? కడిగేదెవరు..?
- స్వీపర్లు, స్కావెంజర్లూ లేరు..?
- పేరుకుపోతున్న చెత్తా, చెదారం..?
- మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తం..?
- చేతులెత్తేస్తున్న జీపీ పారిశుధ్య సిబ్బంది..?

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో స్వీపర్లు, స్కావెంజర్లు లేకపోవడంతో పాఠశాలలు అపరిశుభ్రతకు చిరునామాగా మారాయి. తరగతి గదులు, మరుగుదొడ్లు కడిగేవారు లేకపోవడంతో చెత్తతో నిండిపోయి నిరుపయోగంగా మారాయి. ఇందుకు జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రవు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలే నిదర్శనం. మల్హర్‌రావు మండలవ్యాప్తంగా 5 జిల్లా పరిషత్, ఒక ప్రాథమికోన్నత, 27 ప్రాథమిక, ఒక మోడల్ పాఠశాల, ఒక కస్తూర్బా పాఠశాల మొత్తం 37 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 1853మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. కానీ, ఒక్క పాఠశాలలో కూడా అటెండర్లు, స్వీపర్లు, పార్ట్ స్వీపర్లు లేకపోవడం విచారకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇందులో భాగంగా 2015లో అన్ని పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి రూ.2000 నుంచి రూ.2.500 ఇస్తోంది. మూడేళ్ళ క్రితం 2020 తరువాత మండలంలో 33మంది స్కావెంజర్లను తొలగిస్తూ గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి పాఠశాలను శుభ్రం చేసే బాధ్యత అప్పగించారు. కానీ, అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థులు, వారి తల్లి దండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని సర్పంచ్‌ల చుట్టూ ప్రదక్షణలు చేస్తేనే నెలలో ఒకటి,రెండు సార్లు మాత్రమే పాఠశాలల్లో ఆవరణ, మైదానాలు శుభ్రం చేస్తున్నారు.తరగతి గదులు, మూత్రశాలలు మరుగుదొడ్లు పట్టించుకునే వారే కరువయ్యారు. పలు పాఠశాలల్లో విద్యార్థులే శుభ్రం చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

మూడేళ్ళుగా తీరని సమస్య...

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, వళ్లెంకుంట గ్రామంలో హస్కూల్, ప్రాథమిక పాఠశాలలు, ఎడ్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, రుద్రారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, చిన్నతూండ్లలో ప్రాథమిక పాఠశాల, మల్లారం గ్రామంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, రామరావుపల్లి, నాచారం, అమీరాబాద్, గాధంపల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు, తాడిచెర్లలో హస్కూల్, ఆన్‌సాన్‌పల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలు మన ఊరు-మనబడి పథకానికి ఎంపికయ్యాయి. ఈ పాఠశాలల్లో నీటి పంపులు, విద్యుద్దీకరణ నామమాత్రంగా చేపట్టారు. కానీ మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రం చేసేవారు లేరు. దీనిపై పలుమార్లు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లి దండ్రులు గత ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. మూడేళ్ళుగా సమస్య తీరడం లేదు. ఇప్పటికైనా కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి స్వీపర్లను, స్కావెంజర్లు, నైట్ వాచ్ మెన్లను నియమించాలని కోరుతున్నారు.

వెంటనే నియమించాలి : అక్కల బాపుయాదవ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు, స్కావెంజర్లను తొలగించడం బాధాకరం. పాఠశాలల్లో చెత్త,చెదారం తొలగించేవారు, మరుగుదొడ్లు కడిగేవారు లేరు.ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో పార్ట్ టైం స్వీపర్లను నియమించాలి.

కాకతీయ కెనాల్ స్థలాల్లో యథేచ్ఛగా వ్యాపార అడ్డాలు

ఇసుక లారీలు, భారీ క్రేన్లు, మట్టి డంపులు,
ట్రాన్స్‌పోర్ట్ వాహనాల పార్కింగ్‌కు కేంద్రాలు
కెనాల్‌కు చెందిన స్థలాలలో మట్టి నింపుతూ అడ్డాల తయారీ

నవతెలంగాణ-మట్టెవాడ

ములుగు రోడ్డు నుండి దేశాయిపేటకు వెళ్ళే కాకతీయ కెనాల్‌కు ఇరువైపుల స్థలాలు అడ్డా కేంద్రాలకు నిలయంగా మారాయి. ఒకరిని చూసి ఒకరు స్ఫూర్తి పొందుతున్నారనే విధంగా కెనాల్‌కు చెందిన స్థలాలను యథేచ్ఛగా అక్రమించుకుంటున్నారు. అందరూ చూస్తుండగానే కెనాల్‌కు చెందిన స్థలాలలో పాత గృహాలు పడకొట్టిన మట్టితో నింపేసి వ్యాపార కేంద్రాలకు అడ్డాలను తయారు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ములుగు రోడ్డు నుండి డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ప్రధాన కెనాల్ ఆనుకొని ఉన్న కెనాల్‌కు చెందిన రహదారిపై రేకుల షెడ్డులు వేసుకొని, ఆఫీసులు నిర్మించుకొని వారివారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారంటే అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుంది. కెనాల్‌కు చెందిన ఈ స్థలాలలో మొదట్లో ఇసుక లారీల అడ్డాలకు నిలయంగా ఉండగా ఆ అడ్డలను ఆదర్శంగా తీసుకున్నారెమో కానీ ఆ పక్కనే విగ్రహాల తయారీ, భారీ క్రేన్ల అడ్డాలు తయారయ్యాయి.

సెకండ్ డాక్టర్స్ కాలనీ దాటాక కెనాల్ రహదారి మీదుగా మొరం డంప్పులు కుప్పలుగా పోసుకొని గృహ నిర్మాణదారులు అడిగిన వెంటనే కుప్పలుగా ఉన్న మట్టిని జేసీబీలతో టిప్పర్లలో తరలిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇలా కెనాల్‌కు చెందిన స్థలాల్లో వాణిజ్య కేంద్రాలను ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. కెనాల్‌కు ఒకవైపు వాణిజ్య కేంద్రాలను తయారు చేస్తుండగా మేమేం తక్కువ తిన్నామా అన్నట్లుగా ఫిల్టర్ బెడ్ వైపు కెనాల్ స్థలాలలో గృహ నిర్మాణాల తయారీ కోసం మెటీరియల్ సప్లై అడ్డ తయారైంది. అది చాలాదన్నట్లుగా ఆ పక్కనే నివసిస్తున్న కొందరు వ్యక్తులు ట్రాన్స్‌పోర్ట్ వాహనాల పార్కింగ్ కోసం మేం వాడుకుంటే తప్పేంటని అంటూ కాకతీయ ప్రధాన కాలువ స్థలాలలో మట్టితో నింపుతూ అడ్డాలు తయారు చేస్తున్నారు. అడిగిన వారిని బెదిరిస్తూ అందరి అడ్డాలు తొలగిస్తే మేము వెళ్ళిపోతామని లేదంటే ఇలాగే ఉంటామని, ఎవరికి అయినా చెప్పుకోండని అంటున్నారంటే కబ్జాదారుల బరితెగింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఇలాగే కొనసాగితే కాకతీయ కెనాల్‌కు చెందిన సెంటు భూమి కూడా ఉండదని ఇలా పార్కింగ్ వాహనాలు కెనాలు వెంబడి వెళుతుంటే కెనాల్ దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు స్పందించి అక్రమంగా ఉన్న అడ్డాలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అడ్డాలను తొలగించడంలో ఇరిగేషన్ అధికారులు ఎలా స్పందిస్తారనేది వేచి చూడాల్సిందే...?!







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | జనవరి 02, 2024 | www.navatelangana.com

పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు కిక్కిరిసన సందర్శకులు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం మండల కేంద్రంలోని శివాలయం రామాలయం, మందరగిరి వెంకటేశ్వర స్వామి, సూరారం శివాలయం, అంబటిపల్లి అమరేశ్వర దేవాలయంలో సోమవారం నూతన సంవత్సంర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి ప్రత్యేక దర్శనంలో ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో విలసిల్లాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరలో బారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

- మంత్రి సీతక్క





నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క 2024 ప్రారంభం మొదటి రోజు సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇందిరా గాంధీ చిత్ర పటంతో పాటు బొకే నందించి శాలువతో సత్కరించారు. అదేవిధంగా రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర రాజన్ కూడా మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలసి బొకే అందించి శాలువ తో సత్కరించారు. అనంతరం ఇరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- టెస్టా జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల పరిధి పస్రా గ్రామ ప్రజలకు టేస్తా జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్ సుమలత దంపతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పస్రా హెబ్రోన్ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. టెస్టా జిల్లా అధ్యక్షులు సక నాయక్ దంపతులు హాజరై అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరం కేక్‌ని కట్ చేశారు. అనంతరం లేజర్ పాస్టర్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమలత, రాంచందర్, లక్ష్మీ, రవి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ- ములుగు

ములుగు డీఎస్పీ నలువాల రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపరంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, మంత్రి సీతక్క పీఆర్ఓ బొమ్మ కంటి రమేష్ పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- దళిత సంఘాల నాయకులు



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో సీఐ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం దళిత సంఘాల నాయకులు ములుగు సిఐ రంజిత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్, సెకండ్ ఎస్సై రామకృష్ణను మర్యాదపూర్వకం కలిసి కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్ను రవి మాదిగ, నద్దునూరి రమేష్ మాదిగ, బోడ రఘు మాదిగ, ఓరుగంటి అనిల్ మాదిగ, కోయిల రాంబాబు మాదిగ, గుగ్గిల సుజన్, బోడో సతీష్, మాదారపు రాజు, దార మధు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్

నూతన సంవత్సరం-2024 అందరి జీవితాల్లో విజయాలు సంతోషాలు అష్టైశ్వర్యాలు తీసుక రావాలని ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాం క్షించారు. మంథని నియోజకవ ర్గం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో విలసిల్లాలని అన్నారు.

మసీదు వాడలో స్వీట్లు పంపిణీ



నూతన సంవత్సరం పురస్కరించుకొని జర్నలిస్టు వేముల శ్రీశైలం జ్ఞాపకార్థం కాటారం మండల కేంద్రంలో సోమవారం మసీదు వాడలో ఇంటింటికి తన సోదరుడు వి బోర్రాజు స్వీట్లు పంపిణీ చేశారు.



విశారదన్ మహారాజ్ శిలాఫలక వార్షికోత్సవం

నవతెలంగాణ-గణపురం

డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆవిష్కరించిన శిలాపలక మొదటి వార్షికోత్సవంను సోమవారం ఘనంగా జరుపుకున్నారు గణపురం మండల కేంద్రం ధర్మసమాజ్ పార్టీ అధినేత డా. విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేసి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పాదయాత్రకి గుర్తుగా శిలాఫలక మొదటి వార్షికోత్సవం జరుపుకున్నారు. పూలదండలు వేసి పాదయాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు కండే రవి మహారాజ్, మండల ప్రచార కమిటీ నాయకులు కుర్రి స్వామి, ఇంజపల్లి విక్రమ్, పొన్నగంటి సతీష్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రవి, ముదిరాజ్ సంఘం నాయకులు శాగర్తి ఓంకార్, రఘు, సాగర్, రాహుల్, రియాజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా వళ్లెంకుంట చెరువు మత్తడి పనులు

- ఆందోళనలో ఆయకట్టు రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వళ్లెంకుంట గ్రామపరిధిలోని ఉరచెరువు మత్తడి పనులు అసంపూర్తిగా చేపట్టడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురివుతున్నారు. పనులు సంపూర్ణంగా పూర్తి చేయాలని సంబంధించిన ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణ పథకం కింద చెరువు మత్తడి,సైడ్లకు... నిర్మాణ పనులు చేపట్టాలని గత ప్రభుత్వం రూ.కోటి 21 లక్షలు మంజూరు చేసింది. పనులు చేపట్టిన గుత్తేదారు మాత్రం అసంపూర్తిగా పనులు చేపట్టినట్టుగా తెలుస్తోంది. మత్తడి రెండు వైపులా మొరం పోయాల్సి ఉండగా పోయలేదని, రైతులు మత్తడి ద్వారా చెరువులోకి వెళ్లేందుకు ర్యాంపులు వేయలేదని, మత్తడిని నిటారువుగా నిర్మించడంతో చెరువుకు అవతలి వైపు పొలాలు ముంపునకు గురవుతున్నట్టు ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసంతృప్తిగా చేపట్టిన చెరువు మత్తడి పనులు







సకాలంలో పూర్తి చేయాలని చెరువు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నిబంధనల ప్రకారమే చెరువు మత్తడి పనులు

: ఇరిగేషన్ ఏఈ సారయ్య

వళ్ళంకుంట ఊర చెరువు మత్తడి పనులు నిబంధనల ప్రకారమే జరిగాయి. మత్తడి గోడ కొలతలు ప్రకారమే చేపట్టారు. మత్తడి ర్యాం పనులు, ఇరువైపులా మొరం పనులు త్వరలో పూర్తి అయ్యేలా చూస్తాం.

గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేయాలి

ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకుని జాబ్ మేళాను నిర్వహించడానికి అధికారులు, సిబ్బంది ప్రణాళికను సిద్ధం చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ మినీ కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అధికారులతో నూతన సంవత్సరం సందర్భంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్‌చేశారు. అనంతరం ఉద్యోగులు ఒకరికొకరు కేక్‌ను అందజే స్తుకున్నారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ కంపెనీలలో నిరుద్యోగ గిరిజన యువత ప్లేస్‌మెంట్ల కోసం ప్రముఖ కంపెనీలతో సమన్వయం చేసుకుంటూ మండల స్థాయిలో జాబ్ మేళాలను నిర్వహించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జాబ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. పూర్వ వరంగల్ జిల్లాలోని మారుమూల, అంతర్గత ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ఎంసీహెచ్ బందాలతో సమన్వయం చేసుకోవాలని ప్రాజెక్ట్ మేనేజర్, నేషనల్ హెల్త్ మిషన్, ఐటీడీఏ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ ఆగస్టిన్, అకౌంట్స్ మేనేజర్ నర్సింగ్, జాబ్ జిల్లా మేనేజర్ కొండల్‌రావు, ఎన్‌హెచ్ఎం ప్రాజెక్టు మేనేజర్ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కులు, చట్టాలు కాపాడాలి : ఏఐఏఈఎఫ్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిహక్కులు చట్టాలు కాపాడాలని ఏఐఏఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొట్టే రవి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని సమర్పించారు. ములుగు జిల్లా క్యాంప్ కార్యాలయంలో సోమవారం సంఘం నాయకులు సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాల వల్ల



మాకు ఎలాంటి న్యాయం జరగలేదని హక్కులు చట్టాల కల్పనకోసం సహకరించాలన్నారు. సీతక్క సానుకూలంగా స్పందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఏఈఎఫ్ రాష్ట్ర నాయకులు ఐలబోయిన వీరయ్య, రేగ పాపా రావు, ములుగు జిల్లా అధ్యక్షుడు పోదాం ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, నాయకులు వెనుక ప్రభాకర్, మూయబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ప్రతి అక్షరం ప్రజల పక్షం : సీఐ శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నవతెలంగాణ పత్రిక ప్రతి అక్షరము ప్రజల పక్షం అని పసర పోలీస్ స్టేషన్ సి ఐ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శంకర్ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిక పనిచేయాలని అన్నారు. అపరిస్కత ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దష్టికి తెస్తూ పరిష్కారం దిశగా కషి చేయాలని అన్నారు. నవతెలంగాణ సమగ్ర దినపత్రిక ప్రజాపక్షమై నిలుస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులకు పత్రికలు దిక్సూచి లా నిలవాలని అన్నారు. సామాన్య ప్రజానీకానికి పత్రికలు ఎప్పుడూ ఒక తోడుగా ఉండాలని వారి సమస్య పరిష్కారానికి అధికారుల సమన్వయానికి వారధిగా పనిచేయాలన్నారు. ముందు ముందు నవ తెలంగాణ పత్రిక మరింత అభివద్ధి పథంలో



పయనించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా 'బాడిషా రామకృష్ణ' జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- తాడ్వాయి

సరిహద్దు మండలం మంగపేట మండలానికి చెందిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ అధ్యక్షులు బాడిషా నాగ రమేష్ జన్మదిన వేడుకలు మండలంలోని గంగారం కాలనీలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గంగారం కాలనీ లో శ్రీరామకృష్ణ శివ ట్రస్ట్ బాడిషా నాగ రమేష్ జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేసి పేద ప్రజలకు, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాలనీలోని బొడ్రాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బానిస నాగ రమేష్ పేదల పాలిట ఆత్మబంధువు అని కొనియాడారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, గంగారం పెద్దమనిషి



గౌడ సంఘం నాయకులు బెల్లంకొండ రోశయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు సురభాగ బిక్షపతి, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, బంజర ఎల్లాపూర్ మాజీ వార్డు సభ్యుడు గుండె బోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మరిన్ని సేవలు అందించాలి : ట్రస్ట్ సభ్యులు

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో శ్రీ రామకృష్ణ సేవాట్రస్ట్(రాజు పేట)చైర్మన్ నాగ రమేష్ పుట్టినరోజు వేడుకలు ట్రస్టు ములుగు ఏజెన్సీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ములుగు ఏజెన్సీ సభ్యులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ.. మూడేండ్లుగా పెద్ద దిక్కు కోల్పోయిన మూడు వేలకు పైగా అభాగ్యులను శ్రీ రామకృష్ణ ట్రస్ట్ ద్వారా ఆదుకోవడం అభినందనీయమన్నారు. రమేష్ సేవలు పేదలకు మరింత అందాలని అన్నారు. ట్రస్ట్ సభ్యులు గుండెబోయిన శ్రీహరి గౌడ్ గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచారకార్యదర్శి గుండమీది వెంకటేశ్వర్లు. పైడి మల్ల భరత్ గౌడ్ కుదురు వీరాస్వామి గౌడ్. జీవన్ రత్నం ప్రవీణ్ మోతె మొగిలి తో పాటు 15 మంది పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేల పస్రాలో అపశృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో నూతన సంవత్సర వేల అపశృతి చోటు చేసుకుంది. ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన వాసం పల్లి వినోద్ కుమార్(31) నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు బర్రెను ఢీకొన్న ఘటనలో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. నూతన సంవత్సర వేల వినోద్ కుమార్ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. చిన్న వయసులోనే ఎంచుకున్న లారీలు వాటితో చేసే వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదిగిన వినోద్ తమతో గడిపిన కొద్ది క్షణాల్లోనే అనంత లోకాలకు చేరుకున్నాడని, తాము జీర్ణించుకోలేకపోతున్నామని తోటి మిత్రులు బోరున విలపించారు. తమ కళ్ళ ముందు ఎంతో చలాకీగా హుషారుగా ఉండే కుర్రాడు విగత జీవిగా పడి ఉండడం పట్ల గ్రామ ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు.



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- టీఆర్టీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ రూపొందించిన 2024 క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. హైదరాబాదులో మంత్రి సీతక్కాని ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్, ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్, వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యా వికాసం కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని కోరారు. అందరికీ ఆదర్శమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. విద్యతోపాటు పోటీ పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని ఆమె కోరారు.



నష్టాన్ని రూ. 552 కోట్ల నుండి రూ.275 కోట్లకు తగ్గించాం

- డిసెంబర్ ఉత్పత్తి లక్ష్యం 4.86, సాధించింది 3.35 లక్షల టన్నులు
- ఏరియా జీఎం బళ్ళారి శ్రీనివాసరావు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాల పల్లి ఏరియా గతంలో 552 కోట్ల రూపాయల నష్టాలలో ఉండగా ప్రస్తుతం దానిని 275 కోట్ల రూపాయల నష్టానికి తగ్గించగలిగామని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు వెల్లడించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి ఉత్పత్తి, ఉత్పాదకత పై జరిగిన సమీక్షకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై వివరించారు. అతి త్వరలో భూపాలపల్లి ఏరియాని నష్టాల నుండి పూర్తిగా బయటకు తీసుకు రావడానికి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ నెల ఉత్పత్తి లక్ష్యం 4.86 లక్షల టన్నులు కాగా 3.35లక్షల టన్నులతో 69శాతం, బొగ్గు రవాణా లక్ష్యం 4.86లక్షల టన్నులు కాగా 3.49లక్షల టన్నులతో 72శాతం సాధించిందని తెలిపారు. గనుల వారీగా సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. కేటీకే-1 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 62 శాతం, కేటీకే- 5 బొగ్గు ఉత్పత్తి లక్ష్యం లో 47శాతం, కేటీకే -6 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 42 శాతం, కేటీకే -8 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 36 శాతం, కేటీకే ఓసి -2బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 80శాతం, కేటీకే ఓసి -3 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 74 శాతం సాధించాయని వివరించారు. జనవరి 2024 ఏరియా లక్ష్యం 4. 77 లక్షల టన్నులు, కేటీకే ఓసి 2, ఓసి-3 ఓబి రిమూవల్ 33.90 ఎల్‌బిసిఎం ఉందని వివరించారు. కేటికే ఓసి త్రీ విషయంలో 12 భూ సమస్యలు ఉండగా విజయవంతంగా 10 సమస్యలు పరిష్కరించగలిగామని, మిగతా రెండు కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూగర్భ గనులలో నింపడానికి ఫ్లై యాష్ సమస్యగా ఉందని, కార్పొరేట్ స్థాయి నుండి సమస్య పరిష్కారం చేసి పంపడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ సమస్య ఉన్నందున రెండు సంవత్సరాలపాటు ఇసుక సరఫరా చేసే అవకాశం ఉందని తెలిపారు. గడ్డిగానిపల్లి, కొండంపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అతి త్వరలో అందించాల్సి ఉండగా వారి సహకారం చాలా అవసరమని, వారంతా యాజమాన్యానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏరియాలో యువ ఉద్యోగుల గైర్హాజరు శాతం ఆందోళనకరంగా ఉందని గతంలో డిస్మిస్ చేసిన 47 మంది కాక మరో 55 మంది సిద్ధంగా ఉన్నారని, ఇది చాలా ఇబ్బందికరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏరియాలో గైర్హాజరు సాతాన్ని తగ్గించడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యులు, కార్మిక నాయక సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం(ఐఈడి) ఎస్ జ్యోతి, అధికార ప్రతినిధి అజ్మీర తుకారం డీజీఎం(పర్సనల్), డీవైపిఎం బి శ్యాం ప్రసాద్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన చింతల రాజయ్య, వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన గట్టు మదనమ్మ, గుండా మల్లమ్మ కాసాని రాయమ్మ, ఉమ్మనవేని బక్కయ్య, వీర వేణి బాలయ్య లు ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,



ప్రధాన కార్యదర్శి సాధానందం, ఉపాధ్యక్షుడు మోతె రాజమౌళి, మాదం కొమరయ్య, చింతల పల్లి స్వామి రావు కోశాధికారి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.



మూగ జీవాలను రక్షంచాలి !

నవతెలంగాణ -మహాముత్తారం

గంటకో చొప్పున ప్రాణం విడిస్తున్న మూగజీవాలు(గేదె)లను కాపాడాలని మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామ రైతులు వేడు కుంటున్నారు. స్థానిక రైతులు తెలిపిన విధంగా వివరాల్లోకి వెళ్ళితే మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామ రైతులకు చెందిన మూగ జీవాలు సుమారు 10 గేదెలు ఎక్కడివి అక్కడే మతి చెందుతున్నాయి. నోటి నుండి సొల్లు కారుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండి ఊపిరాడక, మెడ కింద భాగంలో ఎరుపు రంగుగా మారి ప్రాణాలు వదులుతున్నాయని రైతులు అంటున్నారు. గత మూడు రోజుల నుండి పది గేదెలు మతి చెందాయని ఇంకా స్పృహ లేకుండా మత్యువుతో పోరాడుతున్నాయాని అన్నారు. మహాముత్తారం మండలంలో పెగడపల్లి గ్రామంలో రైతులు ఆది నుండి ఇప్పటివరకు సుమారు 2000 ఆవులు ఉన్నాయి. వైద్యం అందక మతి చెందుతున్నాయి. పేరుకే పశు వైద్య భవనం నిర్మించి గాల్లోకి వదిలేశారు. ఇకనైనా కాళీ ఉన్న పోస్టులలో కాంటాక్ట్ బేసిక్ తో భర్తీ చేయాలని గ్రామస్తులు కోరారు.



కోటగుళ్ళకు పూజా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగు ళ్ళకు భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన యంసాని రూప శ్రీ రాజు దంపతులు సోమవారం స్వామివారికి పూజా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు నరేష్ రాజు, రూప శ్రీ దం పతులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజ సామాగ్రిని అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌లు జయలక్ష్మి, స్వర్ణలత, హెడ్ నర్స్ రాణి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న లక్ష్మి-నరసింహులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన మంచినీళ్ళ భాగ్యలక్ష్మి-జంపయ్య నిరుపేద దంపతుల కూతుర్లు చర్మతి,సింధుజలకు ఇదే గ్రామానికి చెందిన ఎల్లండి లక్ష్మి-నరసింహులు వారి స్వంత ఖర్చుతో కర్ణవేదిక కార్యక్రమాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా క్రిస్టియన్ సోదరి సోదరీమణులకు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైస్ ఎంపిపి బడితల స్వరూప రాజయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు నస్పురి తిరుపతి, టేకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట, బెగ్లూర్ లోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాలలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు నూతన వాగ్దాన వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి విశ్వాసులు సభ్యులు జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు స్థానిక సంఘ సభ్యులు పాల్గొని సంతోషాన్ని వ్యక్త పరిచారు. దేశ, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహాదేవపూర్ మండల కేంద్రంతోపాటు కుదురుపల్లి, ఎడపల్లి సూరారం, అంబటిపల్లి, ఎనకపల్లి, పెద్దంపేట, కాళేశ్వరం అన్నారం, బ్రాహ్మణపల్లి, ఎస్సీ కాలనీ చర్చిలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల వ్యాప్తంగా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. సోమవారం మండలంలోని. అన్ని గ్రామాలలోఅర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు ప్రజలు. 2023 డిసెంబర్ 31 సందర్భంగా 2024కు అత్మీయ స్వాగతం తెలుపుతూ యువతతో పాటు పలువర్గాలు చెందిన వ్యక్తులు విందు వినోదాలతో వేడుకలు నిర్వహించుకున్నారు. యువకులు కేక్‌లు కట్ చేసి పంచుకున్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టపాసుల మోతలతో పలు గ్రామాలలో సందడి నెలకొంది. ప్రెస్ క్లబ్ లో కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు.









ఉదయం మహిళలు ఉత్సాహంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో, అన్నీ శుభాలు కలగాలని పూజలు చేశారు.

గోవిందరావుపేట : నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఆనంద ఉత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అధికారులు రాజకీయ నాయకులు కుల సంఘాల పెద్దలు మహిళా సంఘాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ క్యాలెండర్లు పంపిణీ చేశారు. మరో అడుగు ముందుకేసి పెద్ద పెద్ద బ్యానర్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో ఏర్పాటు చేసి వారి వారి ఘనతను చాటుకున్నారు. అనంతరం స్థానిక దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రైస్తవ ప్రార్థన మందిరాలలో కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు



జరుపుకున్నారు.

కనుల పండుగగా 'గట్టు' మల్లన్న బోనాల జాతరజాడి బోనాల జాతర

- మొక్కులు చెల్లించిన సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని తెనుగు(ముదిరాజ్)వాడలో జాడి వారి ఇంట్లో కొలువై, గ్రామ ప్రజల ఇలవేల్పుగా పిలవబడే గట్టు మల్లన్న స్వామి బోనాలు జాతర కనుల పండుగగా సోమవారం జరిగాయి. సర్పంచ్ శ్రీపతిబాపు మల్లన్న స్వామిని దర్శించి మొక్కులు చెల్లించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో,నియమ నిష్ఠలతో వండిన బోనాలు ఊరేగింపుతో మొక్కులు చెల్లించారు.

మల్లన స్వామి వారికి నైవేధ్యం పెట్టి ప్రసాదం స్వీకరించారు. ప్రతి ఇంటా పాడి పంటలు, పిల్లా పాపలు ఆరోగ్యంతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మల్లన్న పట్నం ముగ్గులు, శివ సత్తుల పూనకాలు, పోత రాజు, లక్ష్మి దేవరల విన్యాసాలు,



బసవన్నల వేషాలు,అల్లు తాడు దెబ్బలు, పిల్లనగోవి నాదాలు, ఢమరుకం శబ్దాలు,భక్తుల కోలాహలంతో జాతర ప్రాంగణం మారుమోగింది. అంటు వ్యాధుల నుండి గ్రామం సుభీక్షంగా ఉండాలని, వండిన బోనం సమర్పించడం పూర్వం నుండి ఆన వాయితీగా వస్తుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. అందరూ బాగుండాలి అనే కట్టుబాటుతో అందరూ కలిసి బోనాలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జాడి శ్రీశైలం, వార్డు సభ్యులు సిరంగి రవీందర్,జాగతి మహేష్, అలీం ఖాన్,శీలం లక్ష్మణ్ అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పదవి రావాలని.. 'నగేష్' పాదయాత్ర

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీతక్క ఎమ్మెల్యేగా గెలవాలని , మంత్రి పదవి రావాలని గత నెల 28న భద్రాచలం నుండి పాదయాత్ర ప్రారంభించిన వి నగేష్ సోమవారం మండలానికి చేరుకున్నారు. మండలంలోని పసర గ్రామంలో పాదయాత్ర చేస్తున్న నగేష్ డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి వెంకన్నలు మాట్లాడుతూ భద్రాచలం నుండి గత నెల 28వ తారీఖు నాడు సీతక్క మంత్రి కావాలని హైదరాబాద్ వరకు పాదయాత్రగా పాద యాత్రగా నడుస్తున్న వి నాగేష్ క్షేమంగా హైదరాబాదు వరకు చేరుకోవాలని కోరారు. నగేష్ మాట్లాడుతూ త్యాగమూర్తి అయిన సీతక్క భారీ మెజార్టీతో గెలవడంతోపాటు మంత్రి పదవి రావాలని లక్ష్యంగా గత నెల 28న ఈ పాదయాత్రను



ప్రారంభించారని అన్నారు. హైదరాబాద్ వరకు పాదయాత్ర కొనసాగించి మంత్రి సీతక్కను కలుసుకొని తన అభిమానాన్ని తెలియజేస్తానని చెప్పడం జరిగింది.